GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 07-03-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రజలతో అధికారులు మమేకం కావాలి: మంత్రి వివేక్ వెంకటస్వామి

- ఉమ్మడి మెదక్ జిల్లాలో ఘనంగా ప్రజాపాలన కార్యక్రమాలు
- సమ్మర్‌లో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు
- రెసిడెన్షియల్ పాఠశాలల్లో తాగునీటి సదుపాయం
- కాలుష్య నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
- పంట మార్పిడి 30 శాతం అమలు చేయాలి
- పేదలకు నాణ్యమైన విద్యా, వైద్య సేవలు
- గ్రామ స్థాయిలో ఆరోగ్య సేవలకు ప్రాధాన్యం
- రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన అవసరం
- పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం
- "అధికారులు ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే ప్రజల సమస్యలు పూర్తిగా తెలుసుకుని పరిష్కరించగలుగుతారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి."

4లో

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి

- మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మార్చి చివరి నాటికి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి చేయాలి
- సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి
- పిల్లలకు మధ్యాహ్న భోజనంలో చికెన్ స్థానంలో చేపలు అందిస్తాం
- 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మంత్రులు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతి నిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలని మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి

మిగతా 2లో

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- చెన్నూర్ లో 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రారంభం
- ప్రతి వార్డుకు రూ.15 లక్షల నిధులు ఇవ్వడానికి సిద్ధం
- పారిశుద్ధ్యం, త్రాగునీరు అభివృద్ధి పనులకు ప్రాధాన్యం
- మైనారిటీ ఫంక్షన్ హాల్ అభివృద్ధికి రూ.50 లక్షలతో శంకుస్థాపన



**చెన్నూర్, మార్చి 6(క్రైమ్ మిర్రర్)**

ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు,భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్ కుమార్, వార్డు కౌన్సిలర్ అంబటి శంకర్‌లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

మిగతా 2లో

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి...

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారే ఆది నారాయణ, మాలోతు రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. 99 రోజుల కార్యాక్రమంలో చేపట్టే కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఖమ్మం జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి, పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలన్నారు. ఆర్థిక స్థితిగతులు సహకరించక పోయినా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల గడపకు చేరేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. రైతులు పండించే పంటకు బోనస్ అందించి వారిలో విశ్వాసం కల్పించడమే కాకుండా పేదలకు నాణ్యమైన సన్న బియ్యం రేషన్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని అన్నారు. గతంలో మధ్యవర్తులు లబ్దిదారుల పేరిట మీద ఇండ్లు మంజూరు చేయించుకొని డబ్బులు వసూలు చేసుకున్నారని, నేడు అటువంటి లబ్దిదారులకు ఇండ్లు లభించకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్లలో పేదల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని అన్నారు. క్రీడలలో భవిష్యత్తు ఉంటుందనే భావన యువతకు వచ్చేలా అవసరమైన ఇన్ ఫ్రా అభివృద్ధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గచ్చిబౌలిలో హాకీ క్రీడలు ప్రపంచ స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. క్రీడలలో గాయపడిన క్రీడాకారులకు మెరుగైన చికిత్స అందించే ందుకు చర్యలు చేపట్టామన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రతి వారం అందించే చికెన్ స్థానంలో చేపలు పెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోతులు, కుక్కల సమస్య పరిష్కారం కోసం వాటి సంతానోత్పత్తి నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పని తీరు ఆధారంగానే ప్రజలలో ప్రభుత్వం పట్ల స్పందన ఉంటుందని మంత్రి తెలిపారు. 99 రోజుల కార్యాచరణ సంవత్సరం మొత్తం కొనసాగించాలని ఆయన తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సంయుక్తంగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. లిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామం, పట్టణానికి చేరువ చేసేందుకు అనుసరించాల్సిన విధానంపై చర్చించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 సెక్టార్ లకు సంబంధించి రూపొందించిన ప్రణాళిక క్షేత్ర స్థాయిలో కట్టుదిట్టంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కు తహసిల్దార్ క్యాడర్ కు తగ్గకుండా ఒక అధికారిని ఇంచార్జి గా నియమించాలని, వీరు ప్రతి వారానికి ఒకసారి వెళ్లి అక్కడ భోజనం నాణ్యత పరిశీలించాలని, అక్కడ ఏదైనా తప్పు జరిగితే సంబంధిత అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. గ్రౌండింగ్ కాని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఆసక్తి లేని పక్షంలో అదే గ్రామంలో మరో లబ్ధిదారునికి కేటాయించాలని మంత్రి తెలిపారు. మార్చి చివరి వరకు మొదటి విడత మంజూరు చేసిన ప్రతి ఇల్లు గ్రౌండ్ కావాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా హెల్త్ సెక్టార్ పని తీరు మెరుగ్గా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉన్న యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు అవసరమైన స్టాఫ్ అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత ఆధారంగా ఈ కార్యక్రమం అమలుకు నిధులు కేటాయిస్తుందని అన్నారు.

## మంగపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల పనులపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 06:** శుక్రవారం హత్నూర మండలం, మంగపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మండలంలోని ప్రతి గ్రామంలో పూరి ఇళ్లలో నివసిస్తున్న అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య, నిర్మాణ దశలు, లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ వంటి అంశాలపై పై ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఫోటో కాప్చరింగ్ వెంటనే పంపాలని ఆదేశించారు. అలాగే స్లాబ్ పనులు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు ఏప్రిల్ 20 నుండి 26 తేదీ వరకు నిర్వహించే సంక్షేమ మహోత్సవాల సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారులు తమ స్వంత ఇళ్లలో నివసించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిర్మాణంలో వున్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో నీటి వనరులను పరిశీలించి అవసరమైన చోట్ల బోర్లు మరమ్మతులు చేయడం, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా,రాష్ట్ర స్థాయిలలో అమలు చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీలు,గ్రామపంచాయతీలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన క్లియర్ చేసే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని చెప్పారు. చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్లు, మురుగు కాలువలు, త్రాగునీటి బోర్‌వెల్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డుకు రూ. 15 లక్షల చొప్పున నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, వార్డుల సమస్యలపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు ప్రజలతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం రుణ సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. అర్హత గల మహిళలకు వచ్చే విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరాభివృద్ధి, డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధుల ద్వారా చెన్నూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసి మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. చెన్నూర్‌లో నిర్మాణంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ప్రజా పాలనప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞను అధికారులతో, ప్రజలతో చేయించారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో రూ. 50 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


## పదో తరగతి విద్యార్థులకు అండగా కోమల్ల జలందర్: పరీక్ష ప్యాడ్‌లు, పెన్నుల పంపిణీ..!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అండగా నిలుస్తూ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కోమల్ల జలందర్ ఉదారత చాటుకున్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు & బాలికలు) విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడేలా పరీక్ష ప్యాడ్‌లు మరియు పెన్నులను ఆయన శుక్రవారం పంపిణీ చేశారు. మంచి మార్కులతో రాణించాలి: ఈ సందర్భంగా కోమల్ల జలందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షల పట్ల భయం వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. విద్యార్థులకు చదువు విషయంలో లేదా ఇతరత్రా ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటి పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో జి స్కిల్స్ & కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థ అధినేత ముంజంపల్లి రమేష్, వార్డు సభ్యులు సంగేమ్ కళ్యాణ్ కుమార్, ఐతరవేని వెంకటేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేసిన జలందర్‌ను పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# సోను సూద్ ఫౌండేషన్ అభాగ్యులకు అండ ఉ ఫౌండర్ బుద్దారం శివకుమార్

**సోను సూద్ స్ఫూర్తితో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన సోను సూద్ శివ , మనోహర్ సమాజ సేవక్**



**మహబూబ్నగర్, మార్చి 06(క్రైమ్ మిర్రర్):** సోను సూద్ సార్ వృత్తిపరంగా నటుడు, ప్రవృత్తి పరంగా సమాజ సేవకుడు. కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో సోనూసూద్ సార్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. అదే సమయంలో సోనుసూద్ సార్ ని స్ఫూర్తిగా తీసుకొని ఎటువంటి సమయంలో అయినా మేమున్నామని భరోసాని ఇస్తూ మా దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న మహబూబ్నగర్ సోను సూద్ శివ. సోను సూద్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతో మందికి సేవలు చేస్తూ స్థానికుల మన్ననలను పొందిన సోను సూద్ శివ నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తి అని పలువురు ప్రశంసించారు."రక్తం దొరకక ఏ ఒక్కరు కూడా చనిపోకూడదని ఈ సోను సూద్ ఫౌండేషన్ ప్రారంభించడం జరిగింది".ఒక్కరు రక్తదానం చేయడం ద్వారా ముగ్గురు ప్రాణాలు నిలబడుతాయని అందరికీ అవగాహన కల్పిస్తూ ఎంతోమంది యువతి యువకుల ద్వారా సరైన సమయంలో రక్తదానం చేపించి ఎంతోమంది ప్రాణాలు కాపాడటం జరిగింది. రోడ్ల పైన మతిస్థిమితం లేని వ్యక్తులకి ఎంతో మందికి కటింగ్ స్నానం చేపించి కొత్త బట్టలు ఏపించడం జరిగింది. అలాగే అనేక సందర్భాల్లో అన్నదానం చేయడంతో పాటుగా గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కరోనా లాక్డౌన్ సమయంలో కరోనా అనే మహమ్మారి సోకి ఎంతో మంది చనిపోయారు ఆ సమయంలో సొంత కుటుంబ సభ్యులు కూడా ముందుకు రాలేకపోయారు అటువంటి పరిస్థితుల్లో సోనూ సూద్ ఫౌండేషన్ ముందుకు వచ్చి చనిపోయిన వారికి వారి కుల సంప్రదాయాల ప్రకారం సొంత ఖర్చులతో అంత్యక్రియలు చేయడం జరిగింది. ఇలాంటి మరి ఎన్నో సేవ కార్యక్రమాలు చెయ్యడానికి ఎల్లప్పుడు మా సోనూ సూద్ ఫౌండేషన్ సభ్యులమందరము కృషి చేస్తూనే ఉంటాము. అదేవిధంగా గత ఆరు సంవత్సరాల నుంచి ఆ మహానుభావుని కలవాలన్న ఎన్నో రోజుల కలను నిజం చేసినటువంటి టీ.పి.సి.సీ జనరల్ సెక్రెటరీ ఏపీ. మిథున్ రెడ్డి అన్నకి మేము ఎప్పటికీ రుణపడి ఉంటాము ఈ సందర్భంలో సోనుసూద్ సార్ మాట్లాడుతూ ఇకనుంచి మీకు అన్నివేళలా నేను సహాయ సౌకర్యాలు అందిస్తానని చెప్పి మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సోనుసూద్ ఫౌండేషన్ ఫౌండర్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మహబూబ్నగర్ జిల్లా యూత్ అధ్యక్షులు సోనుసూద్ శివ, సోను సూద్ ఫౌండేషన్ వాయిస్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మహబూబ్నగర్ జిల్లా యూత్ కార్యదర్శి సి. మనోహర్ సమాజసేవక్, జనరల్ సెక్రెటరీ,గుమ్మడాల కిషోర్ గౌడ్,జాయింట్ సెక్రెటరీ, అబ్దుల్ ముబారక్, తదితరులు పాల్గొన్నారు....

# టీఎన్జీవో స్ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం విద్యాశాఖ కార్యాలయం కలెక్టరేట్ ఐ డి ఓసి నందు టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా కమిటీ రూపొందించిన డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి విద్యాశాఖ బాధ్యులు ఎర్రమళ్ళ శ్రీనివాసరావు జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ చావా శ్రీనివాసరావు మరియు విద్యాశాఖ మినిస్టీరియల్ ఫోరం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం దేవేంద్ర కుమార్ లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎన్జీవోఎస్ ఇచ్చే ప్రతి కార్యక్రమంలో విద్యాశాఖ ముందుంటుందని భవిష్యత్ జరిగే టీఎన్జీవోఎస్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముందుండాలని కోరారు మార్చి 8 తారీఖున టీఎన్జీవోఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో విద్యా శాఖలో ఉన్న మరియు ఐడిఓస్ లో ఉన్న మహిళా ఉద్యోగ సోదరీమణులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో చేపట్టే సంక్షేమ పథకాలు ప్రతి విద్యార్థికి చేరేవరకు విద్యాశాఖ సిబ్బంది కృషి చేస్తున్నారని అన్నారు రాష్ట్రంలో ఖమ్మం జిల్లా విద్యాశాఖ ముందు వరుసలో ఉన్నదని అన్నారు టీఎన్జీవోఎస్ ఇచ్చే ప్రతి కార్యక్రమంలో ఐక్యంగా పాల్గొని సంఘం అభివృద్ధిలో ముందుండాలని అలా ముందున్నప్పుడే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు పెండింగ్ లో ఉన్న డిఎలు మెరుగైన పిఆర్సి ని సాధించుకుంటామని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో మధ్యాహ్న భోజన పథకం సంబంధించి ఎండిఎం పోస్టులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టు లను ప్రమోషన్స్ ఇచ్చి భర్తీ చేయాలని విద్యాశాఖలో కేడర్ స్ట్రెంత్ ను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో టిఎన్జీవోఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు ఏం దేవేందర్ కుమార్ యూసఫ్ హైమద్ ఆర్ అశోక్ జిలాని కే శ్రీనివాస్ జి స్వర్ణలత అప్పారావు రెహ్మాన్ పూర్ణ ప్రసాద్ మాణిక్యం ఏ రమేష్ యూసఫ్ పాషా సుధీర్ యాకూబ్ పాషా ఏ ఎం ఓ ప్రభాకర్ రెడ్డి సీఎమ్ఓ ప్రవీణ్ భాను ఏఎస్ఓ వజ్జ కిషోర్ భాస్కర్ శ్రీదేవి జరీనా శాంత కుమారి అనిత సునీత నరేందర్ మాధవరావు సుబ్రహ్మణ్యం నాగేందర్ శ్రీను నాగేశ్వరరావు భాష తదితరులు పాల్గొన్నారు

# రాజ్యసభకు కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన బండ్రు శోభారాణి భాస్కర్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 06:** తెలంగాణ రాష్ట్రం నుండి భారత పార్లమెంటు పెద్దల సభైన రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్ శుక్రవారం రోజు కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసినారు.





# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన జువ్వి నరసింహ

**చౌటుప్పల్,మార్చి 6. క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తుందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 100కేవి ట్రాన్స్ ఫార్మర్ ను శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా జువ్వి నర్సింహ్మ మాట్లాడుతూ.. గ్రామ పరిధిలోని వ్యవసాయ భూముల వద్ద 63కేవి ట్రాన్స్ ఫార్మర్ లోవోల్టేజి సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లానన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడి, నూతన 100కేవి ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయించారన్నారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో రైతులకు లో వోల్టేజ్ సమస్య పరిష్కారంతోపాటు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, రైతులు బత్తుల శ్రీహరి, ఐతరాజు సత్తయ్య, ఊదరి శంకర్, ఐతరాజు శ్రీనివాస్, రాచకొండ కృష్ణయ్య, కొంతం మాధవ రెడ్డి, కొంతం లక్ష్మారెడ్డి, ఐతరాజు శంకర్, పక్కీరు జయలక్ష్మి, కన్నెమోని సుగుణమ్మ, ఐతరాజు బక్కయ్య, కన్నెమోని శ్రీనివాస్, దాసరి శేఖర్, గునుగంటి బాలరాజు, దాచేపల్లి

# పెండింగ్ స్కాలర్షిప్‌లు చెల్లించాలి సబ్ కలెక్టర్‌కు బీసీ యువజన సంఘం వినతి



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 6:** పెండింగ్‌లో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. అయితే ప్రభుత్వం ఇప్పటివరకు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పరీక్షల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని, లేకపోతే ఇవ్వబోమని కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను హెచ్చరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కోర్సులు పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో వారు ఉన్నత చదువులు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఇతర పనులపై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ పేద విద్యార్థుల చదువులకు మాత్రం నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పేద విద్యార్థుల సమస్యలను గుర్తించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జక్క నాగేశ్వర్రావు, పోలగాని వెంకటేష్ గౌడ్, ఎర్రబెల్లి గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్ల మంజూరీకి సహాకరించీన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు

- తెలియజేసిన రాయిపల్లి గ్రామ ప్రజల పక్షాన కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామానికి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో సీఆర్ఆర్ నిధులు నుండి 10,00,000/- లక్షలు,మరియు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 10,00,000/- లక్షలు మొత్తం రాయిపల్లి గ్రామానికి 20 లక్షల రూపాయల సీసీ రోడ్లను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన సీసీ రోడ్లను శుక్రవారం రోజు గ్రామ సర్పంచ్ ఇంద్రాల అంజయ్య కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి అధిక నిధులు మంజూరు చేసినందుకు గ్రామ ప్రజల పక్షాన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయాపల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. శుక్రవారం రోజున బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మైసయ్య తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిఆర్ఎస్ వార్డు మెంబర్ యాదగిరి తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్ర రెడ్డి,కోరే బిక్షపతి,బిఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కొంగరీ యాదగిరి, మాజీ ఎంపిపి భాను,తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందాం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- డబ్ల్యూజేఐ వినతికి రాష్ట్ర మంత్రి పొంగులేటి సానుకూల స్పందన
- నియోజక వర్గ కేంద్రాల్లో 'ఇందిరమ్మ మోడల్ హౌస్' లను ప్రెస్ క్లబ్బులకు ఇవ్వాలని డబ్ల్యూజేఐ సూచన
- ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో డబ్ల్యూజేఐ ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి
- అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి కొన్ని నిబంధనలను మార్చాలని విన్నపం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జిల్లా కేంద్రంలో అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఖమ్మంలోని తన నివాసంలో మంత్రి పొంగులేటిని కలిసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు, జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మరియు నియోజక వర్గ కేంద్రాల్లో అధునాతన ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని, ఖమ్మం జిల్లా అక్రిడేషన్ కమిటీలో 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని, అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన కొన్ని నిబంధనలను మార్చాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఖమ్మంలో అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందామన్నారు. అంతకు ముందు, ఇప్పుడున్న ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల అవసరాలకు ఏ మాత్రం సరి పోవడం లేదని, అక్కడ కనీసం పార్కింగ్ స్థలం కూడా లేదని, ఎక్కువ మంది కూర్చోవడానికి ఇబ్బందిగా వుందని డబ్ల్యూజేఐ ప్రతినిధులు మంత్రి దృష్టికి తెచ్చారు. కొత్త ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించి, అధునాతన భవనం నిర్మించాలని కోరారు. అలాగే, అన్ని నియోజక వర్గ కేంద్రాల్లోనూ స్థలాలను కేటాయించి, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాలను చేపట్టాలని, వీటి నిర్మాణాలు పూర్తి అయ్యే వరకూ తాత్కాలికంగా నియోజక వర్గాల్లో నిరుపయోగంగా వున్న వున్న ప్రభుత్వ భవనాలను కేటాయించాలని కోరారు. అవకాశం వున్న చోట ఇందిరమ్మ మోడల్ హౌసులను ప్రెస్ క్లబ్బుల నిర్వహణకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

### ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో ప్రాతినిధ్యం కల్పించండి

'వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా' ప్రతినిధులకు ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పించాలని మంత్రి పొంగులేటిని యూనియన్ ప్రతినిధులు కోరారు. ఇది 2017లో ట్రేడ్ యూనియన్ యాక్టు క్రింద నమోదు చేయబడిన సంస్థని, 'భారతీయ మజ్దూర్ సంఘ్'కు అనుబంధంగా పని చేస్తుందని చెప్పారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఈ సంఘానికి అక్రిడేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం దొరకక లేదని తెలిపారు. తమ యూనియన్ ప్రతినిధులకు కూడా ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులకు కూడా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పిస్తానని



హామీ ఇచ్చారు.

### అక్రిడేషన్ కార్డుల జారీలో ఇబ్బందికరమైన నిబంధనలను మార్చండి

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన 'ది తెలంగాణ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025'లో కొన్ని అంశాలు జిల్లాల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు 'అక్రిడేషన్ కార్డులు' పొందడంలో ఇబ్బందిగా మారాయని 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులు మంత్రి పొంగులేటి దృష్టికి తెచ్చారు. ఈ సారి 2,000 నుండి 15, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు (చిన్న పత్రికలు) అసలు జిల్లా కేంద్రంలో అక్రిడేషన్ కార్డులే ఇవ్వడం లేదని పేర్కొన్నారు. 15,000 నుండి 25, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు ఒక్క జర్నలిస్టుకు మాత్రమే కార్డు(మండలం) ఇస్తున్నారని, ఫోటో గ్రాఫర్ కు కూడా లేదని తెలిపారు. అలాగే, 25,000 నుండి 75, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు సహితం జిల్లా కేంద్రంలో ఒక జర్నలిస్ట్, ఒక ఫోటో గ్రాఫర్, ఒక మండల జర్నలిస్ట్ కు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇస్తున్నారని, ఒక వేళ జిల్లా కేంద్రంలో పత్రికను ముద్రిస్తే, ఒక కార్డు ఆధనంగా ఇస్తున్నారని వివరించారు. ఇవి ఆయా పత్రికల్లో పని చేస్తున్న ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు ఏ మాత్రం సరిపోనందున, ప్రతి కేటగిరీలో కార్డులు పెంచాలని, జిల్లా కేంద్రాల్లో పని చేసే క్రైమ్, స్పోర్ట్స్, కల్చరల్, ఎడ్యుకేషన్ జర్నలిస్టులకు కూడా రాష్ట్ర స్థాయిలో ఇచ్చినట్లు 'అక్రిడేషన్ కార్డులు' ఇవ్వాలని, పని చేస్తున్న డెస్క్, వెబ్ సైట్, ఫ్రీలాన్స్, కేబుల్ టీవీ జర్నలిస్టులందరికీ కార్డులు మంజూరు చేయాలని 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# మందమర్రిలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

**మందమర్రి మార్చి 6 (క్రైమ్ మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మందమర్రిలోని సిఈఆర్ క్లబ్‌లో మహిళలకు ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలకు మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలందరికీ ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల కోసం నిర్వహించిన ఈ పోటీల్లో బాంబ్ ఇన్ బ్లాస్ట్, త్రో బాల్ వంటి క్రీడలతో పాటు గ్రూప్ డాన్సులు, సందేశాత్మక స్కిట్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మందమర్రి ఏరియాలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 200 మంది సింగరేణి మహిళా ఉద్యోగులు, చుట్టుపక్కల ప్రాంతాల మహిళలు ఈ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చి గెలుపొందిన విజేతలకు, మార్చి 8వ తేదీన జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రధాన వేడుకలో బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ సెల్ సేవాసమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఆర్. సత్యనారాయణ (సీనియర్ పిఓ), సేవా సభ్యులు, మహిళా ఉద్యోగులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.





## ఎన్ఎంఎంఎస్ యాప్లో కూలీలు తప్పనిసరి రెండు ఫోటోలు నమోదు చేయాలి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఉపాధి హామీ సాంకేతిక సహాయకురాలు జెట్ట నిర్మల శ్రీనివాస్ పనిప్రదేశానికీ వెళ్లి పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలు రెండు ఫోటోలను ఎన్ఎంఎంఎస్ యాప్లో తప్పనిసరి నమోదుచేయాలని సాంకేతిక సహాయకురాలు తెలిపారు. అనంతరం ఆమె కూలీలతో మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో పని ప్రదేశంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కూలీలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట క్షేత్ర సహాయకులు ఎన్ రవిందర్ రెడ్డి,ఉపాధి హామీ కూలీలు,తదితరులు ఉన్నారు.

## మృతురాలు కుమ్మరికుంట్ల రాములమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందచేసిన కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల బిక్షపతి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరికుంట్ల జెమ్మయ్యల తల్లి కుమ్మరికుంట్ల రాములమ్మ గురువారం రోజు సాయంత్రం స్వర్గస్తురాలు అయినారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మృతురాలికి నివాళి అర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని,సంతాపమును తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5000/-వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇంద్రాల అంజయ్య,ఉప సర్పంచ్ పంజాల రామకృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్ట ధనుంజయ్య,మాజీ సర్పంచ్ జెట్ట శ్రీశైలం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధయ్యగౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరకాల అంజయ్య గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని అంజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సలహాదారులు బోనగిరి బ్రమాచారి,కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు ముద్దసాని అంజయ్య గౌడ్,వార్డు మెంబర్లు అదే స్వరూప శ్రీశైలం,ఇంద్రాల ప్రమీల అశోక్,కుమ్మరికుంట్ల సాయిమల్లయ్య,జెట్ట నవీన్ మరియు మాజీ ఉప సర్పంచ్ జెట్ట రవి, మాజీ వార్డ్ మెంబర్లు పంజాల అండమ్మ సత్తయ్య గౌడ్, అదే పద్మ నర్సయ్య,కుమ్మరి కుంట్ల ఐలయ్య,ఎన్ఎస్యూఐ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దసాని సాయి కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెట్ట సిద్ధులు, ఆదే సాయిలు, జెట్ట లింగయ్య,ముద్దసాని నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.



## శివాలయం వీధిలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యచరణ ప్రణాలిక కార్యక్రమాన్ని ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం వీధిలో ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 99రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 99రోజుల కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులకు, ప్రజలకు అంశాల వారీగా కమీషనర్ వివరించారు. అనంతరం శివాలయం వీధిలోని మురుగు కాల్వలను మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు కోమల్లా మౌనిక హరిష్,




వానరాసి మరియమ్మ మార్క్,మల్లెల సరిత శ్రీకాంత్, బీజని కళ్యాణి మధు, యాట శివ, పాశికంటి సంపత్, బొట్ల సంపత్,పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్, జేట్ట నీరజా సిద్ధులు,శివాలయం ప్రాంతం ప్రజలు,మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి యెడల చిత్తశుద్ధి లేని పాలకులు

- ఉత్సవ విగ్రహాలుగా యంఎల్ఏలు
- పెండింగ్ ప్రాజెక్టులపై అసెంబ్లీలో నోరు ఇప్పండి
- జిల్లాలో మూసీ ప్రక్షాళన, గోదావరి జలాల వినియోగంపై డిపిఆర్ ను ప్రకటించాలి
- మార్చి, ఏప్రిల్ ప్రజా పోరాట మాసాలు....
- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్

**భువనగిరి, మార్చి 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యలపై మార్చి 8 నుండి 31 వరకు ఇంటింటికి సిపిఎం ద్వారా సమస్యలు అధ్యయనం చేసి గ్రామీణ ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ తెలిపారు. శుక్రవారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని రోజులు గడుస్తున్న పాలకులు మారుతున్న జిల్లా అభివృద్ధిలో మాత్రం పురోగతిలో లేదని అన్నారు. జిల్లా ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న మౌలిక సమస్యలు ఎందుకు పెండింగ్ లో ఉన్నాయో జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రజలకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం, సారవంతమైన భూములున్న సరైనా సాగు నీటి వసతులు లేక పంట భూములు బీళ్లు గా మారుతున్నాయని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న బస్వాపురం ప్రాజెక్టు పనులు నిధులు లేక పూర్తి కావడం లేదని తెలిపారు. ఆలేరు ప్రాంతానికి సాగునీరు అందించే గంధమల్ల రిజర్వాయర్ కు సరిపోను నిధులు ఇచ్చి పనులు చేపట్టాలని సూచించారు. మునుగోడు ప్రాంతానికి జీవనాధారమైన డిండి ఎత్తిపోతలలో భాగమైన శివన్నగూడెం ప్రాజెక్టు పనులు, కాల్వల పనులు నిధుల లేమితో ముందుకు సాగడం లేదని తెలిపారు. ఎలాంటి సాగునీటి వసతులు లేని సంస్థాన్ నారాయణపురం మండలానికి రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ఎంతో అవసరమని అన్నారు. ఈ సమస్యలపై రైతాంగాన్ని ఏకం చేసి పోరాడుతామని తెలిపారు. బొమ్మలరామారం , తుర్కపల్లి , భువనగిరి , బీబీనగర్ మండలాలకు సాగునీరు అందించే శామీర్ పేట జలాశయాన్ని కొండపోచమ్మ నుండి గోదావరి జలాలతో నింపడం ద్వారా రెండు పటలకు నీరు అందుతాయని సూచించారు. అదేవిధంగా జిల్లా ఆరోగ్య రంగంలో కూడా వెనుకబడిందని పూర్తిస్థాయి వైద్యం అందడం లేదని జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సరైన వసతులు, వైద్య పరికరాలు కూడా లేవని, ఎవరైనా డాక్టర్లు కూడా లేరని అన్నారు. రామన్నపేట, మోత్కూరు, ఆలేరు మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేస్తామన్న హామీ హామీగానే




మిగిలిందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లావ్యాప్తంగా వైద్య రంగానికి తగిన నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల వైద్యం అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేటికీ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ , పీజీ, ఇంజనీరింగ్ కళాశాల, చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాల లేక పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యాభివృద్ధికి ఈ బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని కోరారు. దళిత వాడలు, గిరిజన తండాలు సమస్యలకు నిలయంగా మారాయని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని తెలిపారు. చిట్యాల, భువనగిరి ప్రధాన రహదారి వెడల్పు , ఆలేరు రెవెన్యూ డివిజన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు పోరాడి సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్న ఉపాధి హామీ పనుల్లో కేంద్ర ప్రభుత్వం తన వాటా తగ్గించిందని తెలిపారు. అదేవిధంగా నూతన లేబర్ కోడ్ ద్వారా 8గంటల పని 12 గంటలు చేయడం, నూతన విద్యుత్, విత్తన సవరణ చట్టాల ద్వారా రైతాంగాన్ని, సామాన్యులను నిలువుగా ముంచే బిజెపి పాలనను ఎండగట్టాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, పెన్షన్ పెంపు, ఆడపిల్ల పెళ్లికి ప్రభుత్వం భరోసా, ఉద్యోగ కల్పన హామీలు నెరవేర్చలేదని ఈ సమస్యల సాధనకు ఏప్రిల్, మే మాసాల్లో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని జహంగీర్ తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్యకర్తలు మహిళా సోదరీమణులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, ఇన్చార్జులుగా కృష్ణవేణి,రేష్మ బేగం,మౌనిక,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలతో అధికారులు మమేకం కావాలి: మంత్రి వివేక్ వెంకటస్వామి

- ఉమ్మడి మెదక్ జిల్లాలో ఘనంగా ప్రజాపాలన కార్యక్రమాలు
- సమ్మర్‌లో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు
- రెసిడెన్షియల్ పాఠశాలల్లో తాగునీటి సదుపాయం
- కాలుష్య నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
- పంట మార్పిడి 30 శాతం అమలు చేయాలి
- పేదలకు నాణ్యమైన విద్యా, వైద్య సేవలు
- గ్రామ స్థాయిలో ఆరోగ్య సేవలకు ప్రాధాన్యం
- రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన అవసరం
- పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం
- "అధికారులు ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే ప్రజల సమస్యలు పూర్తిగా తెలుసుకుని పరిష్కరించగలుగుతారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి." - మంత్రి వివేక్ వెంకటస్వామి




**మెదక్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 06:** అధికారులు ప్రజలతో మమేకమై పనిచేయాలని, 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలని మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రికి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ… అధికారులు ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చారని, దీన్ని సమర్థంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సమ్మర్ సీజన్‌లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రిపేర్లు, బోర్లు తదితర అవసరాలపై ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వాటిపై అసెంబ్లీలో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల వల్ల కాలుష్యం పెరగకుండా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేలా పర్యవేక్షించాలని అన్నారు. గుమ్మడిదలలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు, సోలార్ సూర్య ఘర్ యోజన పథకం అమలు, ఏటీసీ నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా టీజీఐఐసీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. పంట మార్పిడి విధానాన్ని కనీసం 30 శాతం అమలు చేయాలని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్య, వైద్యం అత్యంత ముఖ్యమని, పేద ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డులు, డిజిటల్ హెల్త్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ… ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. దుబ్బాకలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని, కొత్త మండలాల ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షా 25 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చే సమయంలో రోడ్డు భద్రతపై పూర్తి అవగాహన కల్పించాలని రవాణా శాఖకు సూచించారు. పరిశ్రమలు, నిర్మాణాలు, రహదారుల వల్ల కాలుష్యం తగ్గేలా చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి డీజిల్ తయారీకి ముందుకొచ్చిన స్వచ్ఛంద సంస్థకు సిద్దిపేటలో అర ఎకరం స్థలం కేటాయించాలని కోరారు. ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ… గ్రామ స్థాయిలో ఆరోగ్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక హెల్త్ ప్రొఫైల్ పరీక్షలు నిర్వహించాలని, వైద్య పోస్టులను భర్తీ చేసి డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారులను త్వరగా మరమ్మతు చేయాలని కోరారు.

ఎంఎల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ… మున్సిపాలిటీలలో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని, వాహనాలు అధికంగా నడిచే ప్రాంతాల్లో అండర్ పాస్ నిర్మించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ పంట సాగు పెంచేందుకు రైతులను ప్రోత్సహించాలని, ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఓపీ ఫీజులు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ… గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, పాల ఉత్పత్తి పెంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు డిప్యూటేషన్లు ఇవ్వకూడదన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ… జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పనులను ప్రారంభించాలని అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ… బసవేశ్వర ప్రాజెక్ట్ పనులను ప్రారంభించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, భూములు కోల్పోయిన వారిని ఆదుకోవాలని అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఆయిల్ ఫామ్ పంట అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ… రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల అమలుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించామని, జిల్లా స్థాయిలో శాఖల మధ్య సమన్వయం కొనసాగుతుందని చెప్పారు.

సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ… ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య మాట్లాడుతూ… మార్చి 15 వరకు నిర్వహించే పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్లు నగేష్, మాధురి, అబ్దుల్ హమీద్, మెదక్ మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తారా కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ ప్రారంభోత్సవం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 06:** తార ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రవీణ తెలిపినారు. ప్రత్యేకంగా విద్యాశాఖ అభివృద్ధికై ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమములో భాగంగా 10 రోజుల అభివృద్ధి ప్రణాళిక ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఈ పది రోజుల్లో చేపట్టి చేపట్టవలసిన అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. మొదటి రోజైన శుక్రవారం కార్యక్రమంలో భాగంగా అధ్యాపక బృందము, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సీసీ క్యాడెట్లు, విద్యార్థిని విద్యార్థులు కళాశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగిందని, కళాశాలలో వృధాగా పేరుకుని పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని, దీనివల్ల పర్యావరణ పరిశుభ్రత ఏర్పడి పర్యావరణంలో సమతుల్యత ఏర్పడడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు. ఈ పది రోజులలో నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను తయారు చేసుకోవడం జరిగిందని తెలిపినారు. ఈ పది రోజుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా కళాశాలలో అన్ని రకాలైన రికార్డులను తయారు చేయడము, సైన్స్ విభాగాల లేబరేటరీ సదుపాయాలను మెరుగుపరచడం, కళాశాలలో వివిధ విభాగాలలో చేయవలసిన రిపేర్లను చేయించడం జరుగుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందము ఎన్ఎస్ఎస్ అధికారులు ఎన్సిసి అధికారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్విట్టర్‌లో ఫిర్యాదు చేస్తే గానీ కదలని అధికారులు

- అంబేద్కర్ కాలనీలో ఉప్పొంగిన డ్రైనేజీ ఇళ్లలోకి మురుగు నీరు
- ఎండీఆర్ ఫౌండేషన్ ట్వీట్‌తో స్పందించిన అధికారులు
- తాత్కాలిక పరిష్కారం మాత్రమే శాశ్వత పరిష్కారం కోరుతున్న ప్రజలు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే సమస్యకు కారణమంటున్న కాలనీవాసులు



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 06:** పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో డ్రైనేజీ ఉప్పొంగి రోడ్డుపైకి, ఇళ్లలోకి ప్రవహిస్తున్న సమస్యపై స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించలేదని కాలనీవాసులు తెలిపారు. ఈ సమస్యపై స్థానికులు చేసిన ఫిర్యాదును ఎండీఆర్ ఫౌండేషన్ సభ్యులు ట్విట్టర్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన అధికారులు వెంటనే సిబ్బందిని పంపించి డ్రైనేజీ సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. అయితే ఈ సమస్య తరచూ వస్తోందని స్థానికులు వాపోతున్నారు. గతంలో డ్రైనేజీ పనులు చేపట్టేటప్పుడు సరైన స్థాయిలను పరిశీలించకుండా పనులు చేయడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. సమస్యను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎండీఆర్ ఫౌండేషన్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# బీవీఆర్ఐటీ లో ఘనంగా "ఏఎస్‌హెచ్‌రేఈ" విద్యార్థి శాఖల సంస్థాపన వేడుక

- మూడు కళాశాలలో విద్యార్థి సంఘాలను అధికారిక స్థాపన
- ప్రమాణ స్వీకారం చేసిన విద్యార్థి ప్రతినిధులు
- హెచ్‌వీఏసీ రంగంలో పెరుగుతున్న అవకాశాలు
- విద్యార్థులే పరిశ్రమ భవిష్యత్: బిల్ మెక్క్వాడే
- విద్యార్థులకు సాంకేతిక అవగాహన పెంపు: ఆదిత్య విస్సం
- విద్యార్థులకు విలువైన పరిచయం: డాక్టర్ సంజయ్ దూబే
- ప్రపంచ సమాజంలో భాగస్వామ్యం: వేమా రెడ్డి
- ఏఎస్‌హెచ్‌రేఈ విద్యార్థులకు అభినందనలు: ఎస్.ఎం. సుధాకర్
- ఇంజనీరింగ్ విద్యార్థులకు విస్తృత అవకాశాలు: డాక్టర్ కపిలన్

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 06:** నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలలో శుక్రవారం అమెరికన్ సొసైటీ ఆఫ్ హీటింగ్, రిఫ్రిజిరేటింగ్ అండ్ ఎయిర్ కండిషనింగ్ ఇంజనీర్స్ (ఏఎస్‌హెచ్‌రేఈ) ఆధ్వర్యంలో ఎస్‌వీఈఎస్ విద్యార్థి శాఖల సంస్థాపన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్‌హెచ్‌రేఈ అధ్యక్షుడు బిల్ మెక్క్వాడే హాజరై విద్యార్థి శాఖలను అధికారికంగా ప్రారంభించారు.

**మూడు కళాశాలల్లో విద్యార్థి సంఘాల ప్రారంభం:**

ఈ సందర్భంగా బీవీఆర్ఐటీ నర్సాపూర్, బీవీఆర్ఐటీ హైదరాబాద్, ఎస్‌వీసీడబ్ల్యూ భీమవరం విద్యార్థి సంఘాలను అధికారికంగా స్థాపించారు. అనంతరం విద్యార్థి ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేసి సంఘాలను బాధ్యతాయుతంగా నడిపించేందుకు నిబద్ధత వ్యక్తం చేశారు.

**హెచ్‌వీఏసీ రంగంలో విస్తృత అవకాశాలు:**

ఈ సందర్భంగా బిల్ మెక్క్వాడే మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మౌలిక సదుపాయాల విస్తరణ, డేటా సెంటర్లు, ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థల పెరుగుదలతో హెచ్‌వీఏసీ సాంకేతికతలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. విద్యార్థులే పరిశ్రమ భవిష్యత్తని ఆయన పేర్కొన్నారు.

**విద్యార్థుల అభివృద్ధికి సంస్థల మద్దతు:**

శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సం మాట్లాడుతూ ఏఎస్‌హెచ్‌రేఈ విద్యార్థి శాఖల స్థాపన విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పెంపుకు మంచి అవకాశమని తెలిపారు. విద్యార్థి సంఘాలను బలోపేతం చేయడానికి సంస్థ తరపున పూర్తి




సహకారం అందిస్తామని చెప్పారు.

**విద్యార్థులకు గ్లోబల్ పరిచయం:**

బీవీఆర్ఐటీ నర్సాపూర్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే మాట్లాడుతూ హెచ్‌వీఏసీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఏఎస్‌హెచ్‌రేఈ అధ్యాయం ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి పరిచయం లభిస్తుందని పేర్కొన్నారు.

**ప్రపంచ సమాజంలో భాగస్వామ్యం**

ఏఎస్‌హెచ్‌రేఈ డెక్కన్ అధ్యాయ అధ్యక్షుడు వేమా రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన విద్యార్థి శాఖలు 132కు పైగా దేశాల్లో ఉన్న గ్లోబల్ సమాజంలో భాగమవుతాయని తెలిపారు.

**విద్యార్థులకు విస్తృత ఉపాధి అవకాశాలు:**

ప్రాంతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ కపిలన్ మాట్లాడుతూ యాంత్రిక, విద్యుత్, సివిల్ ఇంజనీరింగ్ రంగాలను కలిపే హెచ్‌వీఏసీ వ్యవస్థలకు భవిష్యత్తులో భారీ డిమాండ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ వి. మురళీ కృష్ణ, డాక్టర్ ఎ. వరుణ్, డాక్టర్ ఆర్. ముత్తలగు సమన్వయం చేశారు. కార్యక్రమంలో ప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్ శుక్రవారం రోజు హైదరాబాద్ నాగోల్ లోని దేవకి కన్వెన్షన్ హాల్లో జరిగిన ముద్దసాని సాగర్ రెడ్డి - మధురిమల కుమార్తె సాహితి రెడ్డి - ప్రీతం రెడ్డిల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించినారు.



# తెలంగాణ దేవాలయాల నిర్మాణాల్లో సైన్స్

- సదస్సులతో విద్యార్థుల్లో పరిశోధనాత్మక అవగాహన
- డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల నిర్మాణాలలో సైన్స్ (శాస్త్రీయ విజ్ఞానం) దాగి ఉందని ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ సూర్యనారాయణ అన్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. "ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్: ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బిహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్-2026" అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే ఈ జాతీయ సదస్సుకు ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకీరుల్లా ముఖ్యఅతిథిగా హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. విశిష్ట అతిథిగా ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా హైదరాబాద్ బివిఆర్ఐటి మహిళ ఇంజనీరింగ్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తోటకూర రమేష్ లు హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. సదస్సుల వల్ల విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే పరిశోధన పట్ల అవగాహన కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సు సావనీరును ఆవిష్కరించారు. భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో తెలంగాణలోని దేవాలయాలు, చారిత్రక కట్టడాలలో సైన్స్ యొక్క ప్రాధాన్యత గురించి తెలుసుకోవచ్చున్నారు. అనంతరం రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభ వేడుకలో ప్రధాన వక్తగా హాజరైన ప్రొఫెసర్ సూర్యనారాయణ "తెలంగాణ వాస్తుశిల్పంలోని వైజ్ఞానిక అద్భుతాలు" అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రాచీన మధ్యయుగాల్లో అనేక దేవాలయాలు, చారిత్రక కట్టడాలు నిర్మాణం జరిగిందన్నారు. ఈ నిర్మాణాలలో మన పూర్వీకులు ఉపయోగించిన సైన్స్ అమోఘమైనదన్నారు. ముఖ్యంగా తెలంగాణలో కాకతీయులు, కుతుబ్ షాహీలు, ఆసఫ్ జాహీల కాలంలో అనేక నిర్మాణాలు జరిగాయన్నారు. ప్రధానంగా రామప్ప దేవాలయం ఇటీవల కాలంలో యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిందన్నారు. రామప్ప దేవాలయ నిర్మాణం భూకంపాలు వచ్చిన తట్టుకునే విధంగా సాండ్ బాక్స్ టెక్నాలజీని వినియోగించారన్నారు. ఈ నిర్మాణంలో నీటిలో తేలియాడే ఇటుకలను వాడారన్నారు. ఇది నాటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనం అన్నారు. అదేవిధంగా దేవాలయాల నిర్మాణాలలో విద్యుత్ అయస్కాంతాన్ని వాడకం, గర్భగుడిలోని విగ్రహాల కింద రాగి రేకులను వాడడం వల్ల దేవాలయాలలోకి ప్రవేశించినప్పుడు మెదడులోని న్యూరాన్స్ ను ప్రభావితం చేయడం వల్ల మానసిక శాంతి కలుగుతుందన్నారు. ఐఐటీ హైదరాబాద్ కు చెందిన మరొక ప్రధాన వక్త ప్రొఫెసర్ జ్యోతి రంజన్ మొహంతీ మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణాలలో ధ్వని, కాంతి ప్రధాన పాత్ర పోషించాయన్నారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి వెంకటేశ్వరరెడ్డి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రమేష్ ఇతర అధ్యాపక బృందం, వివిధ విశ్వవిద్యాలయాల నుండి వచ్చిన ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీత రమేష్**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ ప్రజా సమస్యలను తెలియజేసే జర్నలిస్టుల యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చిట్యాల మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు అన్నారు. చిట్యాల మున్సిపల్ కార్యాలయం లో శుక్రవారం టి యు డబ్ల్యు జె (హెచ్-143)అధ్యక్షులు రేగొండ వేణుమాధవ్ ఆధ్వర్యంలో ఇటీవల వారు బాధ్యతలు స్వీకరించినందున ఇరువురికి సన్మానం చేశారు. అనంతరం జర్నలిస్టులందరి సౌలభ్యం కోసం జర్నలిస్టు కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ప్రెస్ క్లబ్ ఏర్పాటు కై తగిన స్థలాన్ని మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను జర్నలిస్టులే ప్రజల్లోకి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా కూడా చేయడంలో జర్నలిస్టు ముఖ్య భూమిక పోషిస్తారనడం లో సందేహం లేదన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వం కార్యక్రమాలే కాకుండా ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ వార్తల రూపంలో తెలియజేస్తారన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో స్థానిక జర్నలిస్టులు పాలుపంచుకోవాలని సలహాలు సూచనలు అందజేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రభుత్వం జర్నలిస్టులకు ప్రాధాన్యతనిస్తుందని, జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా జర్నలిస్టుల కమ్యూనిటీ హాల్, ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలోటి యు డబ్ల్యు జె(హెచ్-143) చిట్యాల మండలం అధ్యక్షులు రేగొండ వేణుమాధవ్, టి ఇ యం జె యు నియోజక వర్గ అధ్యక్షులు కొల్లోజు శ్రీకాంత్, టి యు డబ్ల్యు జె కోశాధికారి బొడిగె విజయ్ కుమార్, కార్యదర్శి మూడ వెంకటాద్రి, అంతటి నాగరాజు, దేశగోని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' ప్రారంభం

**99 రోజుల లక్ష్యంతో పట్టణాభివృద్ధికి శ్రీకారం**

**అధికారులు,ప్రజాప్రతినిధుల ప్రతిజ్ఞ**

**5వ వార్డులో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ప్రత్యేక అధికారి సాయి కుమార్**





**రామకృష్ణాపూర్, మార్చి 6 క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు క్యాతనపల్లి పురపాలక పరిధిలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల)' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. స్థానిక రాజీవ్ చౌక్ వద్ద పురపాలక ప్రత్యేక అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ సాయికుమార్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.కార్యక్రమం ప్రారంభ సందర్భంగా అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పట్టణాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. రాబోయే రోజుల్లో పట్టణంలో చేపట్టాల్సిన అత్యవసర పనులపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణపై ఎక్కడా రాజీ పడకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ ప్రణాళికలో భాగంగా ఇంటింటికీ చెత్త సేకరణను వేగవంతం చేయడం, తడి,పొడి చెత్త వేరు చేయడం, మురుగు కాలువల శుభ్రపరిచే పనులు చేపట్టనున్నారు. దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించడం, రోడ్ల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం, నిరుపయోగంగా ఉన్న బోరుబావులను మరమ్మతు చేయడం వంటి చర్యలు తీసుకోనున్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా 5వ వార్డులో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ప్రత్యేక అధికారి సాయికుమార్ పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వసతులు, పారదర్శక సేవలు అందించడమే ఈ 99 రోజుల ప్రణాళిక లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల సహకారం అవసరమని అధికారులు కోరారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ లో భాగంగా గ్రామ పంచాయతీ సన్నాహక సమావేశం మరియు గ్రామ పంచాయతీ ప్రాంగణాన్నీ శుభ్రపరచడం జరిగింది ఈ కార్యక్రమములో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ , ఉపసర్పంచ్ జంజ్ రాజు , పంచాయతీ సెక్రటరీ శారదా, వార్డసభ్యులు రాచమల్ల మహేష్, సపిడి అనిత, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

**దైద రవీందర్**



**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ కేంద్రంలోని డాక్టర్స్ కాలనీలోని మాజీ సింగిల్ విండో చైర్మన్ వీర్లపాటి జానయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని జానయ్య మరియు వారి కుమారుడైన వీర్లపాటి శ్రీనివాస్ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి



# వివాహ వేడుకలో పాల్గొన్న

**ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకపర్తి గ్రామ ఎర్రప్ప బిక్షం ద్వితీయ కుమారుడు కిరణ్ వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు నకిరేకల్ ఎమ్మెల్యే కుటుంబ సభ్యురాలిగా వేడుకకు విచ్చేసిన ఆమె, నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో ఆవుల మాధవి నల్లగొండ జిల్లా మహిళా సంఘాల అధ్యక్షురాలు. ఆవుల సుందరయ్య యాదవ్ చిన్నకపర్తి గ్రామ సర్పంచ్. బెల్లంకొండ లావణ్య రఘుగ్రామ ఉపసర్పంచ్.వార్డు సభ్యులు వలిగొండ కవిత సత్యనారాయణ, పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, దేశపాక మధు. పెరక నాగ రాజు,రొండి నరసింహ, పాకాల నరసింహ శ్రీ పొలిమేర దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల రాఘవేందర్‌కు సన్మానం

పెద్దకాపర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పెద్దకాపర్తి ప్రభుత్వ పాఠశాలకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా ₹2,20,000 విలువైన ఫర్నిచర్‌ను క్యూరియా మేనేజ్‌మెంట్ ఇప్పటికే అందజేసిన విషయం తెలిసిందే. ఈ సహకారం పట్ల కృతజ్ఞతగా ఈరోజు పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి క్యూరియా మేనేజ్‌మెంట్ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్యూరియా హైదరాబాద్ సైట్ హెడ్ మురళీకృష్ణ వల్లూరి, హెచ్ ఆర్ హెడ్ చిక్కల వెంకట్, సీనియర్ హెచ్ ఆర్ జ్యోతి బొనగిరి, సౌమిత మేడంలను పాఠశాల తరఫున మరియు గ్రామ ప్రజల తరఫున ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఈ సహాయ కార్యక్రమం జరగడంలో ముఖ్య పాత్ర పోషించిన క్యూరియా సంస్థలో రీసెర్చ్ సైంటిస్ట్ గా పనిచేస్తున్న గ్రామ పౌరుడు మరియు 2001 పదో తరగతి బ్యాచ్ విద్యార్థి డా. ఆవుల రాఘవేందర్ను కూడా పాఠశాల తరఫున ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ఆవుల జానయ్య యాదవ్, ఆవుల రాము యాదవ్, తాటి చంద్రమౌళి, గుండెబోయిన నర్సింహ, గుజ్జరి యాదగిరి హాజరై క్యూరియా మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# డిడియూ -జీకేవై - రిటైల్ సేల్స్ అసిస్టెంట్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

-ఖమ్మం మహిళా ప్రాంగణం అధికారిని వేల్పుల విజేత

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో) :** దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం)టేకులపల్లి ఖమ్మం నందు నిరుపేద అనాధ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు వివిధ కోర్సుల యందు శిక్షణ ఇవ్వబడును. ఇందులో భాగంగా నూతనంగా రిటైల్ అండ్ సేల్స్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంభించ బడుతున్నట్లు మహిళా ప్రాంగణం అధికారిని వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియపరిచారు.రిటైల్ అండ్ సేల్స్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ అనేది దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన కింద ఒక నైపుణ్య శిక్షణ. ఇది గ్రామీణ యువతను రిటైల్ రంగంలో అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి రూపొందించబడింది.ఈ శిక్షణ పూర్తిగా ఉచితం. 100% ఉద్యోగ నియామక మద్దతును అందించడంపై దృష్టి పెడుతుంది మరియు సాఫ్ట్ స్కిల్స్ ఐటి మరియు ఆంగ్లంలో శిక్షణను కలిగి ఉంటుంది.

**అర్హతా వివరాలు**

10వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలి.18 - 35 సంవత్సరముల వయస్సు కలిగిన వారై ఉండాలి.3 నెలల కాల



పరిమితి.ఉచిత భోజన సౌకర్యంతో పాటు హాస్టల్ వసతి కూడా కల్పించబడును.ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరు. దరఖాస్తుతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోస్ ఆధార్ కార్డు 10వ తరగతి మార్క్స్ మెమో మరియు ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు జిరాక్సులు జతపరచవలెను. శిక్షణానంతరము ప్రభుత్వామోదితమైన సర్టిఫికెట్ ఇవ్వబడును దరఖాస్తులు ఇవ్వవలసిన వారు మరియు ఇతర వివరములకు కార్యాలయ పనిదినములో ఉవ 10.30 నుండి సావ 5.00 లోపు మహిళా ప్రాంగణం ఆఫీసు నందు సంప్రదించగలరు. లేదా ఫోన్ నెంబర్ 7660022512, 7660022513 నందు సంప్రదించగలరు.

# రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణకు సన్మానం

సన్మానించిన రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి గౌరవాధ్యక్షులు రెబ్బాసు రాములు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మరియు మేజర్ గ్రామపంచాయతీ శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణను ఉపసర్పంచ్ మోటె రమేష్ మరియు పాలకవర్గాన్ని రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బాసు రాములు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరం మాట్లాడుతూ రామన్నపేట ఒకప్పుడు ఇబ్రహీంపట్నం నుంచి ఆలేరు వరకు నల్గొండ నుంచి శాలిగౌరారం వరకు సమితిగా ఉండేది అని 1952 నుంచి 2009 వరకు నియోజకవర్గ కేంద్రంగా ఉండేది అని అనంతరం నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గంలో కలవడం జరిగింది. రామన్నపేట ప్రత్యేక నియోజకవర్గం ఏర్పడాలని గత కొన్ని రోజులుగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఏర్పాటు చేసుకొని వివిధ రకాల కార్యక్రమాలు చేస్తూ అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి రామన్నపేట నియోజకవర్గం ఏర్పడాలనేని వారికి వినతి పత్రాలు



ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా రామన్నపేట మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించడం జరిగిందని రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ ఉపసర్పంచ్ మోటె రమేష్ మరియు పాలకవర్గాన్ని సన్మానిస్తూ రామన్నపేట నియోజకవర్గ సాధన సమితికి మద్దతు ఇవ్వాలని తెలపడం జరిగింది. అనంతరం సర్పంచ్ గరిక సత్యనారాయణ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బాసు రాములును సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి నాయకులు గడ్డం యాదగిరి, బందెల అశోక్, ఎండి ఇమామ్ సాబ్,నకిరేకంటి నరేష్,పెండెం రవీందర్,తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్ల హవా..

- మన్నికైన రోడ్ల కోసం..మెరుగైన కాంట్రాక్టర్లు.
- బ్లాక్ లిస్టులో ఉండాల్సిన కాంట్రాక్టర్లకు వంత పాడుతున్నది ఎవరు?

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలో పైరవీల రాజ్యం నడుస్తుంది. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రోడ్ల నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్లు ప్రజాధనం వృధా చేస్తున్న సంబంధిత ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు దీంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం ఇస్తున్నారు. క్రిష్టారావు పేట సూరారం ప్రధాన రహదారి నిర్మాణం జరిగి వారం రోజులు కూడా కాకుండానే రోడ్ల పైన కంకర తేలడం పగుళ్లు తేలడం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నట్లు ఉంది. తక్కువ నాణ్యత గల సిమెంట్, తారు మరియు కంకర వాడటం వల్ల నిర్మాణంలో లోపాలు తలెత్తడం అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. నాణ్యతలేని రోడ్ల నిర్మాణం కారణంగా కొద్దిపాటి వర్షాలకే సిమెంటు, తారు రోడ్లు దెబ్బతిని, గుంతలు తేలి, ప్రమాదకరంగా మారుతున్నాయి. నిధుల దుర్వినియోగం, నాసిరకం మెటీరియల్ వాడకం, పర్యవేక్షణ లోపం వల్ల రోడ్ల మన్నిక తగ్గి, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, లోపాలు ఉంటే చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించిన ప్రజా ప్రతినిధుల అండదండలతో కాంట్రాక్టర్లు నాసిరకంలు రోడ్ల నిర్మాణానికి తెరలేపుతున్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్ శుక్రవారం రోజు హైదరాబాద్ నాగోల్ లోని దేవకి కన్వెన్షన్ హాల్లో జరిగిన ముద్దసాని సాగర్ రెడ్డి - మధురిమల కుమార్తె సాహితి రెడ్డి - ప్రీతం రెడ్డిల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.



# హౌసింగ్ ఏఈ పై దాడి..!!

- గ్రామ సర్పంచి ముందే నిరసన వ్యక్తం చేసిన ఏఈ



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహదేవపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయి అంటూ గత కొద్ది రోజుల క్రితం సంబంధిత అధికారులతో చర్చలు జరిగిన ప్రాథమిక నివేదిక మాత్రం సామాన్య ప్రజలకు అందలేదు. ఇందిరమ్మ ఇండ్ల కొలతలలో తేడా ఉందంటూ విచారణ చేపట్టే హౌసింగ్ ఏఈ తన పై దాడి జరిగిందంటూ మర్యాద ఇస్తలేరు అంటూ నిరసన తెలియజేసారు. మూడు రోజుల క్రితం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ డి ఈ నన్ను కొట్టిండు ప్రజలేమో నన్ను తిడుతున్నారు అని గ్రామ సర్పంచి ముందే బయటాయించి నిరసన వ్యక్తం చేశారు.

# సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో) :** భైరవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఆయన సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావుతో కలిసి సీతారాములు కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సీతమ్మ ప్రజాసేవలో ముందుండేవారని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు ఉప సర్పంచ్ ఆలేటి ఉమామహేష్ భద్రాజీ వేంకటేశ్వరరావు బాలెబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.